బీసీలమంతా.. కాసాని వెంటే..

పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకుంటాం

బీసీలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాల్సిందేనంటున్న బీసీ నేతలు



రంగారెడ్డి, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : బీసీల అభ్యున్నతికి జీవితాన్ని ధారబోసిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని బీసీ నేతలు కొనియాడుతున్నారు. 96 కులాలను ఐక్య వేదిక పేరుతో ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కాసాని ఘనతను వివరిస్తున్నారు. పార్లమెంటులో బడుగు బలహీన వర్గాల గొంతుక వినబడాలంటే కాసానిని గెలిపించుకుని తీరాలని బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి. రాజ్యాధికారానికి దూరం కావడం వల్లనే బీసీలు రాణించలేకపోతున్నారని, చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుందామని నేతలు పేర్కొంటున్నారు. బీసీలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలతోపాటు నిస్వార్థంతో కూడిన ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి బీసీల శక్తిని, ఐక్యతను చాటుదామని పిలుపునిస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా.. కాసాని వెన్నంటే ఉండి ఆయన గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా కాసాని విజయానికి పాటుపడదామని నేతలు కోరుతున్నారు.

బీసీల సత్తా చాటుతాం : కాశీనాథ్ యాదవ్

బీసీలు కేవలం రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకులు కాదు. మాకంటూ ఎంతో ఆత్మాభిమానం ఉన్నది. పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుని మా సత్తా చాటుతాం. బీసీల్లో ఐక్యతపై కాంగ్రెస్ నేతలు అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీలంతా ఈ ఎన్నికల్లో సమైక్యంగా నిలబడి బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుని బీసీలంటే అల్లాటప్పాకాదని నిరూపిస్తాం. బీసీ ఓటర్లు సైతం రాజకీయ పక్షాల మోసపూరిత మాటలను గుర్తించాలి. బీసీలకు ప్రాధాన్యతనిచ్చిన పార్టీకి అండగా నిలవాలి.

రాజకీయాలకతీంగా ఒక్కటవుతాం : అబ్దుల్ సత్తార్

పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థిగా బీసీ బిడ్డ కాసానికి టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ ఈ వర్గంపై తన చిత్తశుద్ధిని చాటుకున్నది. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెనుకబడిన వర్గానికి చెందిన మా నేతను చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలిపించుకుని బీసీల్లో ఐక్యతను నిరూపించుకుంటాం. ఇతర పార్టీలు బీసీ వర్గాలకు సీటు ఇవ్వకపోవటంతో పాటు పైగా అవహేళనగా మాట్లాడటం సరికాదు. బీసీలు సైతం ఈ ఎన్నికల్లో విజ్ఞతతో వ్యవహరించాలి. చేవెళ్లలో కాసానిని గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు తగిన గుణపాఠం నేర్పాలి.

ఏకమై అహంకారులకు బుద్ధి చెబుతాం : నాగేశ్, ఆరెకటిక సంఘం

ఇంకా ఎంతకాలం బీసీలందరం ఒక్కటి కాకుండా ఉందాం. ఇప్పటికైనా ఏకమై అహంకారంతో బీసీలను చులకన చేసి మాట్లాడుతున్న నేతలకు బుద్ధి చెబుతాం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా ఏంటో చూపిద్దాం. ప్రతి ఇంటికి తిరిగి బీసీలను కూడగడుదాం. కొంతమంది అహంకారపరుల నోటికి తాళం వేయాలంటే మన ఓట్లు కాసాని జ్ఞానేశ్వర్‌కు వేసి గెలిపించాలి.

కాసాని గెలుపు కోసం ప్రచారం చేస్తాం : కర్ణ కోట బాలింగోజీ బీసీ సంఘం నాయకుడు

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవడానికి ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తాం. బీసీ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్నది. మనం తలుచుకుంటే బీసీ అభ్యర్థి గెలువడమనేది పెద్ద సమస్య కాదు. ప్రతి బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓట్లు వేసి గెలిపించుకుందాం. కారు కూతలు కూస్తున్న వారికి కంట్లో కారం కొట్టినట్లు కావాలి. బీసీలను ఇంత చులకన చేస్తున్న వారికి గుణపాఠం చెప్పుదాం.

భారీ మెజార్టీ అందిస్తాం : రాములు

తెలంగాణలో బీసీ సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు. చెవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నాయకుడికి టికెట్ కేటాయించడం హర్షణీయం. బీసీ ఓటర్లు అందరూ ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది.

బీసీలు రాజకీయంగా ఎదగాలి : జంగయ్య

బీసీలు రాజకీయంగా ఎదుగాల్సిన అవసరం ఉన్నది. బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు బీసీలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనేక మంది బీసీలకు పార్టీ తరపున టికెట్ ఇచ్చారు. బీసీలందరూ బీసీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

కాసాని గెలుపు ఖాయం : కావలి మల్లేశ్ ముదిరాజ్, హైతాబాద్, షాబాద్ మండలం

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపొందడం ఖాయం. 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలమంతా ఏకతాటిపైకి వచ్చి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని పార్లమెంట్‌కు పంపిద్దాం. చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చూపుదాం.

బీసీ నేతను గెలిపించుకుందాం : పరిగి గణేశ్ గౌడ్, మల్లారెడ్డిగూడ, షాబాద్ మండలం

బీసీనేతను ఎంపీగా గెలిపించుకుంటే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఎంతో సేవ చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఈ ప్రాంతంపై మంచి పట్టున్నది. ఎన్నో రోజుల తర్వాత ఒక బీసీ నాయకుడికి అవకాశం వచ్చింది. ఇతర పార్టీల్లో బీసీలను పట్టించుకునేవారే కరువయ్యారు. పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి మన ఓటు మన నాయకుడికే వేసుకుని భారీ మెజార్టీతో బీసీ నేత జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం.

కాసాని గెలుపు అహంకారులకు చెంపపెట్టు కావాలి : రేగొండి శ్రావణ్ కుమార్, మంబాపూర్ గ్రామం

బీసీలపై కాంగ్రెస్ నేతలు అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి.. తిరిగి బీసీలనే అవమానపర్చేలా మాట్లాడడం సిగ్గుచేటు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు అహంకార నాయకులకు చెంపపెట్టు కావాలి. కాసాని విజయం కోసం బీసీలు సైనికుల్లా ముందుకు కదలాలి.

బీసీలంతా ఏకమై సత్తా చాటాలి : మల్లేశం, ఖానాపూర్ గ్రామం

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను సీఎం కేసీఆర్ గుర్తించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాల బీసీలందరం మూకుమ్మడిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను బలపరుస్తూ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీల సత్తా చాటాలి.

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి : జి.రాజేందర్ గౌడ్, వికారాబాద్

చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా టీఆర్ఎస్ తరపున బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు మంచి అవకాశం కల్పించడం సంతోషకరం. బీసీలకు దమ్ముంటే కాసానిని ఎంపీగా గెలిపించుకోవాలని ఓ నాయకుడు విసిరిన సవాలుకు మనమందరం ఏకమై ఓటు ద్వారా సమాధానం చెప్పాలి. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఉన్నది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా చేసిన అనుభవం జ్ఞానేశ్వర్‌కు ఉన్నది. అత్యధికంగా ఉన్న బీసీలంతా పార్టీలకతీతంగా ఆయనకు ఓటేయాలి.

బీసీల గళం వినిపించాలి : గిరీశ్ కొరారీ, వికారాబాద్

బీసీలందరం ఏకతాటిపైకి వచ్చి రానున్న ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం. అప్పుడే బీసీల ఐక్యత సమాజానికి చాటినట్లు అవుతుంది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గానికి పెద్దపీట వేసి బీసీలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. బీసీల సత్తాను చాటేందుకు ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

మా నాయకుడిని మేము గెలిపించుకుంటాం : మల్లేశ్ ముదిరాజ్, మోత్కూరు, దోమ మండలం

96 కులాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీ గెలిపించి మా బీసీల సత్తా చాటుతాం. ఓట్ల సమయంతో బీసీలను పావులుగా వాడుకొని అధికారం దక్కించుకుంటున్న రెడ్డి వర్గానికి చెందిన నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో చుక్కలు చూపిస్తాం. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం. మాట్లాడే ముందు కులమతాలకు అతీతంగా మాట్లాడాలనే విషయాన్ని ఆయా పార్టీల నాయకులు గుర్తుంచుకొని మాట్లాడాలి.

బీసీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జోగు నర్సింహులు, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు

బీఆర్ఎస్ అధినేత బీసీ నాయకుడికి ఇచ్చిన అవకాశాన్ని బీసీలందరూ ఏకమై సద్వినియోగం చేసుకోవాలి. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలి. బీసీల మధ్య చిచ్చుపెట్టి ఏకం కాకుండా చేస్తున్నారనే విషయాన్ని బీసీలు గమనించి ఐక్యతతో ముందుకెళ్లాలి. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని సత్తా చాటుదాం. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటువేసి మన ఐక్యతను చాటిచెప్పాలి. అగ్రకులాల నేతలు మనందరినీ ఓటు రాజకీయాలకు బలిపశువుల్లా వాడుకుంటున్నారు.

పార్టీలకు ప్రజా సంక్షేమం ప్రధానం..

మోసపూరిత వాగ్దానాలు కాదు

ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత

నేతి రాజాకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

దుండిగల్, ఏప్రిల్ 21: రాజకీయ పార్టీలకు ప్రజా సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని, మోసపూరిత వాగ్దానాలు, స్వార్థ రాజకీయాలు కాదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. సూరారం డివిజన్(129) టీఎస్ఐఐసీ కాలనీలో జరిగిన కార్యక్రమంలోబీజేపీ సీనియర్ నాయకులు, టీఎస్ఐఐసీ కాలనీ మాజీ అధ్యక్షులు నేతిరాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హామీలను మించి అభివృద్ధి చేశామని, కాని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరిచారని ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రహమాన్, సాంబ శివరావు, జనార్దన్ రెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..

దుండిగల్: బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే వివేకానంద్‌తో పాటు నిజాంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షులు వాకలపూడి రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే వివేకానంద్ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, స్థానిక నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్, బాచుపల్లి, క్రాంతి నగర్ పరిసర కాలనీలలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో పలు పార్కులు, కాలనీలలో పర్యటిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుధాకర్ కాసాని, మాధవి పైడి, సుజాత, బాలాజీ నాయక్, మహిళా అధ్యక్షురాలు అర్పిత, డివిజన్ అధ్యక్షులు మధు, కృష్ణ మంజరి, సాంబశివారెడ్డి, సతీష్, వెంకటేష్, వెంకటేశ్వర రావు, రవీందర్ రెడ్డి, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌దే పక్కా విజయం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్

కూకట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 21: మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ కుమార్‌లు తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లు ఆదివారం సమావేశమై, ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్కాజిగిరి పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో పాటు ప్రజలందరి దీవెనలు బీఆర్ఎస్ పార్టీకి సొంతమన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ పనితీరును హర్షిస్తూ, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు గెలిపించారన్నారు. రాష్ట్రంలో మాయ మాటలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్రంలో అధికార పార్టీ బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీలేదని, ఇక్కడి ప్రజలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బీజేపీలకు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తారని రాగిడి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నేతలంతా కలిసి సంఘటితంగా పనిచేయాలని, ఎన్నికలలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీని అందించాలన్నారు. అలాగే, ఈ నెల 24న బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ ఘట్టానికి బీఆర్ఎస్ పార్టీ నేతలంతా భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

అందుబాటులో ఉంటా.. ఆదరించండి

మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



కేపీహెచ్‌బీ కాలనీ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, చిత్రంలో రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 21: ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, అభిమానంతో ఆదరించి భారీ మెజార్టీని అందించాలని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేపీ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందూ పార్చున్స్ ఫీల్డ్, వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్య ర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మా ట్లాడుతూ, పదేండ్ల క్రితం తెలంగాణ రాష్ట్రం తో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ప్రజలు కరెంటు, తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడేవారన్నారు. వేసవి వచ్చిందంటే పవర్ హాలీడేస్ కనిపించేవని, రోడ్లపై మహిళలు బిందెలతో ధర్నాలు చేసే పరిస్థితు లు ఉండేవన్నారు. రాష్ట్ర సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో కరెంటు సమస్యలన్నింటిని పరిష్కరించి 24 గంటల నాణ్యమైన అంతరాయం లేని కరెంటు సరఫరా చేశారన్నారు. అలాగే తాగు నీటి కష్టాలను పరిష్కరించారని తెలిపారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వానికి పరిపాలన చేతగాక, ప్రజలకు కరెంట్, తాగునీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. గతంలో మల్కాజిగిరిలో ఎంపీగా గెలిచిన సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం, ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు స్థానికంగా ఉండరని, ఇక్కడి ప్రజల సమస్యలపై వారికి అవగాహన లేదన్నారు. స్థానికుడినైన తనను ఎంపీగా గెలిపిస్తే, మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కూకట్‌పల్లిలో పదేండ్ల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరిగాయని, చేసిన పనుల ను చూసి ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీని ఆదరించారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, శ్యామలరాజు, అసోసియేషన్ నేతలు, ఇంకా బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్లాక్ కలర్ కాలేజి బ్యాగు పోయినది
ముండ్ర సాయి కిషోర్, S/o. రవికుమార్, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ. నాకు సంబంధించి 10th, ఇంటర్, B.Tech, పాస్‌పోర్ట్, సెల్‌ఫోన్, పర్స్, పర్స్‌లో ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, పాస్‌పోర్టు నెం. P3792043, పాన్ కార్డు, ATM కార్డు, క్రెడిట్ కార్డులో ఉన్న బ్లాక్ కలర్ బ్యాగు కూకట్‌పల్లి నుండి భరత్‌నగర్ పై ఓవర్ పైన అమీర్‌పేట రోడ్డు పైపు వెళుతుండగా బైకు వెనుక కట్టేసిన బ్యాగు జారి పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.
సెల్: 7013212929, 9440885631

సీనియర్ సిటిజన్స్‌కు ఎమ్మెల్యే అభినందన

దుండిగల్, ఏప్రిల్ 21: సూరారం కాలనీ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ సీనియర్ సిటిజన్స్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీని ఇటీవల ఎన్నుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నూతన కమిటీ సభ్యులను ఆదివారం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. బహదూర్‌పల్లిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వివేకానంద్ ప్రత్యేక పూజలు చేశారు.

'ఎడ్జిమోంట్ ది గ్లోబల్ పాఠశాల' ఆధ్వర్యంలో ఆదివారం గండి మైసమ్మ నుంచి పోచంపల్లి వరకు నిర్వహించిన 2కే రన్ ఉత్సాహంగా సాగింది. ఇందులో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.
– దుండిగల్, ఏప్రిల్ 21;

మనసున్న మారాజు కేసీఆర్: ఎమ్మెల్యే గాంధీ

కొండాపూర్, ఏప్రిల్ 21: పైసా ఖర్చు లేకుండా.. పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన మనస్సున్న మహారాజు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆయన గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాన్ని వారి విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే గాంధీ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల నుంచి అపూర్వ స్పందనతో పాటు పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, పేదోడి సొంతింటి కలను నయా పైసా ఖర్చు లేకుండా పూర్తి చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు.

డబుల్ బెడ్‌రూం నివాసితులతో ఎమ్మెల్యే గాంధీ